# జీవన కెరటాలు - రచయిత

**'అప్రాప్యం నామ నేహాస్తి ధీరస్య వ్యవసాయినా'** అంటే ఎడతెగకుండా కృషి చేసే వారికి లోకంలో పొందరానిదంటూ ఏదీలేదు.

ఎంచుకున్న రంగంలో ఎలాంటి ఫలాపేక్ష లేకుండా కర్మయోగిలా పనిచేసుకుంటూ పోవాలి. అప్పుడు పేరు తనంతట తానే వస్తుంది. కీర్తి నీడలాంటిది. అందుకుందామని వెంటపడితే పరుగుతీస్తుంది. పట్టించుకోకుండా మన పనివైపు మనం పయనిస్తుంటే అదే మన వెంట పడు తుంది.

ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఎన్నో ఆధునిక శాస్త్ర విజ్ఞాన ఫలాల వెనుక ఇలా కర్మ యోగుల్లా ఎందరో కృషి చేశారన్న విషయాన్ని మనం గుర్తిం చాలి. కేవలం తమను ఆ విధాత ఒక బాధ్యతను కొంగున కట్టి ఈ ప్రపంచానికి పరిచయం చేశాడని తెలుసుకున్నారు. ఆ మార్గంలో పయనిం చారు. జీవితాల్ని సార్థకం చేసుకున్నారు. ఫలితం, పేరు ప్రఖ్యాతులు వాటంతట అవే వారికి ప్రసాదంగా లభించాయి.

పేరు ప్రఖ్యాతులపై ప్రీతిని అధిగమించి శ్రమించాలి. చాలా అజ్ఞాతంగా, ఆడంబరాలకు దూరంగా కృషి చేస్తూ ఉంటే మారుమూల పల్లెలో కూర్చున్నా ప్రపంచం మనసు అన్వేషించుకుంటూ వస్తుంది. కీర్తి కిరీటాలను వెంట తెస్తుంది. మనలో ఉన్న ప్రతిభ వెనుక ఒక మహాశక్తి పనిచేస్తుందనీ, మనం ఆ శక్తికి వినియోగ పడు తున్న పరికరాలేనన్న భావన ఉన్నప్పుడే అజ్ఞాతంగా పనిచేయగలం. అద్భుతాలను సాధించగలం.

సంకల్ప బలం ఉండాలి. . . సాహసం తోడు కావాలి. అంతులేని అన్వేషణ. . . విరామం లేని పరిశ్రమ కలగలిస్తే కలిసిగట్టుగా ప్రయాణిస్తే - విజయం పెంపుడు పావురం లాగా ఎగిరొచ్చి భుజం మీద వాలుతుంది.

1. ఐశ్వర్యం మన ప్రవర్తనను గమనించుకునే అవకాశం ఇవ్వదు. పేదరికంలోనే ఆత్మ పరిశీలన చేసుకునే సదవకాశం లభిస్తుంది.
2. కష్టాలు మనలోని అంతర్గత శక్తిని వ్యక్త పరిచేందుకు తోడ్పడేవే కానీ అపజయాలకు గురి చేసేవి కావు.
3. పేదరికం, శాపం కాదు, అది మన కార్యసిద్ధికి సహకరించే ఒక సాధనం.
4. కర్మయోగిలా జీవిత ఎత్తు పల్లాల మార్గంలో కొద్ది చదువుతో పల్లెనుండి బయలుదేరి అంతర్జాతీయ స్థాయి వ్యక్తులతో పనిచేసి జీవితాశయాలు నెరవేర్చుకున్న వ్యక్తి అనుభవసారం, సమాజమునకు పనికి వచ్చే విధంగా మలిచి వ్రాసిన పుస్తకమే ఇది!

**ఆంధ్రజ్యోతి (డైలీ) నవ్యశీర్షిక 10-2-2011, ఆదివారం** **ఒక 'పనివాడి' ఆత్మకథ**

ఆత్మకథ ఎక్కువగా రచయితలు, మేధావులు, నాయకులు, కళాకారులు రాసుకుం టుంటారు. 'పనివాళ్ళు' ఆ పని చేయడం అరుదు. విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణంలో పనిచేసే ఒక వ్యక్తి వృత్తి అనుభవాలు ఎంత ఆసక్తికరంగా ఉండొచ్చో  కేకలతూరి క్రిష్ణయ్య ఆత్మకథ 'జీవన కెరటాలు' చదివితే అర్థమవు తుంది  ఆయన చిత్తూరు జిల్లా పాకాల మండలం శంఖంపల్లె గ్రామంలో 72 ఏళ్ల క్రితం పుట్టారు.  హైస్కూలుతోనే చదువు ఆపేసినా అనుభవంతో ఇంజనీరై దేశవిదేశాల్లో 50 సంవత్సరాలకు పైగా వివిధ ప్రాజెక్టుల్లో పనిచేశారు. ఆయన ఆత్మకథలో ఎన్నో ఆసక్తికర విషయాలు సమాజానికి ఉపయోగపడే జీవిత అనుభవాలు ఉన్నాయి.

**శ్రీ పి. విజయబాబు , ఆంధ్రప్రభ సంపాదకులు ,** **ప్రభుత్వ సమాచార కమీషనరు**

ఈ రోజు క్రిష్ణయ్యగారు రచించి ఆవిష్కరింపబడుతున్న మూడు గ్రంథాలు చాలా వైవిధ్యమైనటువంటివి. సామాన్యంగా రచయితకు ఒక అభిరుచి ఉంటుంది, ఒక ముద్ర ఉంటుంది. కానీ యీ మూడు గ్రంథాలు చాలా విలక్షణమైవి.  అటువంటి వాటిని సలక్షణంగా క్రిష్ణయ్య గారు వ్రాయటం గొప్ప విషయము.  ఇవి విలక్షణమైన వైనా ఈ మూడింటిలో ఒక విధమైన అంశం ఉంది. అదేమిటంటే ప్రతి గ్రంథమం లోను అన్ని విషయాలు తన అనుభవం రంగరించి పరిపూర్ణంగా రూపొందిం చారు. రచనలలో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ అని రెండు విధములుంటాయి.  ఫిక్షన్ వ్రాయటం తేలిక. ఎవ్వరైనా వ్రాయవచ్చు.  ఏదైనా ఒక విషయం తీసుకొన్నప్పడు కొన్ని కల్పించి, ఊహించి వ్రాసేయవచ్చు.  నాన్‌ఫిక్షన్ వ్రాయ డానికి ఒక కమిట్‌మెంట్ ఉండాలి. అనుభవముండాలి.  దీనిని అక్షరబద్ధం చేసే సామర్థ్యం, క్రమం తెలియాలి.

వ్యక్తిగతంగా క్రిష్ణయ్య గారు నాకు పరిచయం లేకపోయినప్పటికీ వారు రచించిన గ్రంథాలు చూచిన తర్వాత వారి గొప్ప ఆలోచనలు అర్థమైనాయి. సామాన్యంగా రచయితలు పేరు తెచ్చుకోవడానికో, కాలక్షేపానికో, రచయిత లనిపించుకోవలెననో వ్రాస్తారు. కానీ క్రిష్ణయ్య గారు వ్రాసిన ఈ గ్రంథాలలో సమాజానికి మేలు చేయాలని, సమాజానికి ఉపయోగపడాలనే తపన కన బడుతుంది.

ఆదర్శమైన జీవితం గడుపుతూ, అను భవాలను అక్షరబద్ధం చేసి సమాజానికి అందించాలి అనే రచయితలను వ్రేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. "ఎదుటి వారికి చెప్పేటందుకే నీతులున్నాయి" అని ఆరుద్ర గారన్నారు. కానీ ఇక్కడ క్రిష్ణయ్య గారు తన జీవితంలో అనుభవాలతో నేర్చుకున్న విషయా లను, సమాజానికి ఉపయోగపడాలనే వ్రాశారు. వీటిలో ఏ ఒక్క విషయం కూడా కల్పించి, గొప్పగా వ్రాయాలనేది లేదు. క్రిష్ణయ్య గారి జీవితంలో దాపరికం లేకుండా అనుభవించిన కష్టాలు, రకరకాల బాధలు వ్రాసి, వాటిని ఎలా అధిగ మించింది చక్కగా వ్రాశారు. సాగరంగా భావించే ఈ సంసారంలో ఎగిసిపడే కెరటాలు ఒడ్డుకు చేరి సముద్రంలో కలిసిన తరువాత గాని వాటి గమ్యం తెలియదు. అదే విధంగా జీవితాను భవంతో పండి ఒక దరి చేరిన జీవితాను భవాలు చాలా చక్కగా వివరించారు.

ప్రతి వ్యక్తికి శారీర దారుఢ్యం చాలా అవసరం. వ్యాయామం చేసే వారికే కాకుండా ప్రతి ఒక్కరికీ ఎన్ని కాలరీలు ఆహారం తీసుకోవలెనో, ఏ విధంగా ఆరోగ్యం కాపాడు కోవలెనో క్రిష్ణయ్యగారి గ్రంథంలో చక్కగా వివరించారు. శరీరం, ఆరోగ్యంగా, దృఢంగా లేనప్పుడు మనకున్న ఊహలను, కలలను బాధ్యతలను నెరవేర్చలేము. మానవుడు జీవితమ నుభవించి వయసుడిగి, శరీర కండరాలు కరిగి, పండ్లు ఊడిపోయి, వెంట్రుకలు తెల్లబడి, కంటి చూపు మందగించి కదలలేని స్థితిలో కూడా మనిషిలోని కోర్కెలు చావవు. ఏదో చేయాలనే తపన అణగారదని శ్రీ ఆది శంకరాచార్యులు చెప్పారు. ఆ విధంగా ఏడు పదులు దాటి వయసులో కూడా క్రిష్ణయ్య గారికి అటువంటి తపనే సమాజానికి ఎంతో ఉపయోగపడే సద్గ్రందాలను వ్రాయిచాయని నేను భావిస్తున్నాను.

**డా॥ బాపురెడ్డి, ఐ.ఏ.యస్. (రిటైర్డ్), ప్రముఖ కవి.**

కేకలతూరి క్రిష్ణయ్య గారి ఇంటి పేరుకు తగినట్లే కేకలు వేశారు. ఆయన మూడు కేకలు మూడుర గ్రంథాలుగా వెలువడ్డాయి. కవితలు, సాహిత్యాలు సహజంగా అందరు వ్రాయవచ్చు. కానీ క్రిష్ణయ్య గారు ఈ మూడు గ్రంథాలు వైవిధ్యమైనవి. ఆయన జీవిత పరిపక్వత చెందింది. ఒక జాతీయ స్థాయికి వచ్చింది. పరిపక్వత వచ్చింది అని చెప్పడానికి ఈ గ్రంథాలే నిదర్శనం. ఇందు లోకి విషయాలు, విశేషాలు, వాస్తవాలు మానవజాతికి ఎంతో ఉపయోగకరం ఉన్నాయి. ఇటువంటి గ్రంథాలు వ్రాయడం సామాన్యమైన విషయం కాదు. దీని

వెనుక ఎంతో కృషి, ఎంతో శ్రమ, తపన కనబడుతాయి. ఇటువంటి పుస్తకాలు వ్రాయాలనుకోవడంలో క్రిష్ణయ్య గారి గొప్ప వ్యక్తిత్వం తెలుస్తుంది. ఈ పుస్తకాలు చదివి ప్రక్కకు పడవేసేవి కావు. వీటిని చదువుటకు అర్హత ఉండాలి. శ్రద్ధ ఉండాలి. చాలా అధ్యయనం చేయాల్సిన పుస్తకాలు. ఇటువంటి గ్రంథాలు వ్రాయాలనుకునేవారు. ఈ హైదరా బాదులో ఎంత మంది ఉన్నారు అని నేను అడుగు తున్నాను. క్రిష్ణయ్య గారు ఇదే విధంగా వ్రాస్తూ తన శేష జీవితాన్ని దేశానికి, తెలుగుతల్లికి అంకితం చేయాలని కోరుకుంటున్నాను..

**డా॥ సి.ఎన్. గోపినాథ్ రెడ్డి , ఐ.పి.యస్. జైళ్ళశాఖ సంచాలకులు,**

కేకలతూరి క్రిష్ణయ్య గారు ఇదివరకే నాకు తెలుసు. ఇంతకు ముందు ఆయన రచించిన 'విశ్వవిఖ్యాత బలాఢ్యులు' పుస్తకావిష్కరణకు నేను హాజరైనాను. ఆ పుస్తకాన్ని ఇంగ్లీషులో అనువదిం చుటకు కూడా క్రిష్ణయ్య గారు చాలా శ్రమ తీసుకొన్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా ఈ పుస్త కాలు వ్రాయడానికి వారు సేకరించిన విషయాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఎంతో చదువుకున్న చాలా మందికి కూడా తెలియని విషయాలు ఈ గ్రంథాల్లో ఉన్నాయి.

ఆయన జీవిత సారాంశాన్ని 'జీవన కెరటాలు' అనే పుస్తకంలో పొందుపరిచారు. అదే విధంగా సృష్టిలోని సమస్త కార్యక్రమాలు ఒక దానితో ఇంకొకటి సమన్వయంతో సాగుతున్నట్లుగానే, మానవుని జీవితం కూడా క్రమశిక్షణతో నడుపుకుంటూ, సృష్టి క్రమాన్ని అనుసరించిన మంచి జీవితం గడపవచ్చు అని మరియు మన సంస్కృతి విధి విధానాలు గురించి వివరంగా 'సృష్టి సమన్వయం - క్రమశిక్షణ' అనే పుస్తకం వ్రాశారు. పై చెప్పిన గ్రంథాలన్నీ సమాజానికి ఎంతో ఉపయోగ పడతాయి. క్రిష్ణయ్య గారు ఇటువంటి గ్రంథాలు మరెన్నో వ్రాయాలని కోరుకుంటున్నాను.

**డా॥ ఎ.బి.కె. ప్రసాద్ ,అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు,**

కేకలతూరి క్రిష్ణయ్య గారిని నేను చూసి నప్పడు సామాన్య వ్యక్తిగా అనుకున్నాను. కానీ ఆయన 'ఆత్మకథ' "జీవన కెరటాలు" పుస్తకం చదివిన తర్వాత తనను అసామన్య వ్యక్తిగా గుర్తించాను.

కష్టపడి జీవితంలో పైకి వచ్చిన వారికి అదృష్టం గురించి చెప్పరాదు అంటారు. క్రిష్ణయ్య గారు చాలా పేద పరిస్థితి నుండి ఎంతో కష్టపడి, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, అసమాన్యమైన అనుభాన్ని గడిస్తూ వృద్ధిలోకి వచ్చారు. వారి అనుభవన్నాంతా వడబోసి సమాజానికి మార్గదర్శకంగా ఈ పుస్తకాన్ని రచించారు. సమయాభావంవల్ల ఈ పుస్తకంలోని రెండు విషయాలు ప్రస్తావించి నా ప్రసంగం ముగిస్తాను.

1. వ్యక్తి బ్రతికి ఉన్నప్పడు మన అవసరాలకు, కష్టసుఖాలకు ఒదగని వారు, కనీస ప్రేమభావంతో మెలగని వారు, ఆ వ్యక్తి చనిపోయినప్పడు వచ్చి బాధపడటము, కుటుంబసభ్యుల మీద చూపే అభిమానం కొంతమందికి నచ్చదు. అటువంటి ఒక మార్గదర్శి యదార్థ సంఘటన తెలుపు చున్నాను.

"హిందీ సినిమాలలో రాజకుమార్ అనే నటుడు కథానాయకుడు ఉండేవాడు. శ్రీ దిలీప్ కుమార్ సహచరుడు, రాజ్ కుమార్ నటనలో ప్రత్యేకత ఉండేది. అతను నటించే కథ కూడా ప్రత్యేకత ఉండేది. సుమారుగా ఆయనకు 65 సంవత్సరాల తర్వాత పరమపదించారు. తను చనిపోవడం ఖాయం అనుకున్నప్పడు వారి కుటుంబ సభ్యులను దగ్గరకు పిలిచి, నేను చనిపోతే ఇరుగు పొరుగు గానీ, ఇతరులకు ఎవ్వరికీ చెప్పవద్దని చెప్పారు. ఇంట్లో వారు ఆయన చెప్పినట్లే చేశారు".

శవం బిక్షగాడిది అయినా, రాజుదైనా ఎవ్వరికొరకూ ఆగదు. సామాజిక కట్టుబాట్లు, మానవ సంబంధాలు అన్ని సందర్భాలలో పాటించితేనే వాటికి విలువ ఉంటుంది. చనిపోయినప్పడు సానుభూతి చూపడం అసహజంగా ఉంటుంది. ఇక్కడ క్రిష్ణయ్య గారు తాత్త్విక టచ్ ఇచ్చినారు.

**2. చదువుల గురించి ఈ విధంగా చెప్పారు. . .**

" ఇది మెకనైజ్డు సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషన్" పద్ధతి ఫలితమేమో అనిపిస్తుంది. పోటీ ప్రపంచ ములో పుస్తకములు చదివి మంచి మార్కులు సంపాదించడం, మంచి ర్యాంకులు సాధించడం కొరకు చదివిన చదువుల ఫలితం. బయటి

ప్రపంచం తెలియదు. కొత్త విషయాన్ని గురించి ఆలోచించలేరు. చెప్పినా అర్థం చేసు కోలేరు. అందుకే తల్లిదండ్రులు పిల్లలు చేసే పనుల గురించి మంచి, చెడు గురించి చెప్పబోతే, పూర్తిగా వినకుండానే. నీకు తెలియదు డాడీ! నీకు తెలియదు మమ్మీ!అని తప్పించుకొని వెళ్ళిపోతారు. అందుకే చదివేటప్పుడు బయట ప్రపంచం గురించి, ఇతర విషయాలు, మంచి చెడ్డలు ఇంటా బయటా మనం చేసే పనులలో వాళ్ళను కూడా కలుపుకుని చేయడం మంచిది. ఇటు వంటివి చదివించే పద్ధతిలో ప్రవేశపెడితే ఉపయోగపడుతుంది. ఇప్పటి యువతకు చాలా మందికి లోకజ్ఞానం తక్కువని ఋజువైనది. వెనుకటి ఎడ్యుకేషన్ పద్ధతిలో చదువు మరియు లోకజ్ఞానంతో బయట ప్రపంచంలో అడుగు పెట్టేవారు. ఆత్మస్థైర్యం మెండుగా ఉండేది" అన్నారు.

ఇది చాలా గొప్ప విషయం. ఆలోచిం చాల్సిన విషయం. ఈ విషయాన్ని తల్లి దండ్రులు ఆలోచించి పిల్లల విషయంలో జాగ్రత్త తీసుకుంటే మంచిది. ఇది చాలా గొప్ప గ్రంథం, అందరూ చదవవలసినది.

**టి. సాంబశివరావు,** ఎమ్.ఎ.ఉపన్యాసకులు - రచయిత
డా॥ మ.చె.మా.వ.సంస్థ, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 169.

పూజ్యులైన క్రిష్ణయ్య గారికి నమస్సులతో. . .

మీచే విరచితమైన 'జీవన కెరటాలు' మా హృదయాన్ని తాకి, ఎంతో అనుభూతిని కలిగించాయి. మీ జీవన పోరాటం, ఆరాటం, అభివృద్ధి, ఆకాంక్షలు, అభిప్రాయాలు, అనుభవాలు, ఆలోచనలు అన్నీ నేటి యువతకు కరదీపికలు. కాచి ఒడపోసిన నెయ్యికే, నాణ్యత ఎక్కువ. అదే విధంగా మీ 'జీవన కెరటాలు' ఎంతో నాణ్యతను సంతరించుకున్నాయి.

ఇక విషయ ప్రాధాన్యత కొస్తే - అష్టమ సంతానంలో ఆఖరు వ్యక్తిగా, అందరి అభిమానాన్ని పొందిన అరుదైన శక్తిగా మీరు వెలిబుచ్చిన ఎన్నో విషయాలు మాలాంటి వారికి ఎంతో విజ్ఞాన దాయకంగా, కొత్త విషయాలను, విశేషాలను తెలియచేశాయి. నేటి తరానికి ఇది ఒక "ఆధునిక భగవద్గీత" గా ఉపయోగపడు తుందనేది నా నిశ్చిత అభిప్రాయం.

మీరు చూసిన ప్రాంతాలు, వారి వేష భాషలు మీ ఉద్యోగ ధర్మంగా నిర్వర్తించిన పనులు, తద్వారా ఈ దేశాభివృద్ధిలో మీ పాత్ర అనన్య సామాన్యం మరియు అరుదైన జీవన సాఫల్యంగా అనిపించింది. నలుగురు కుమా రులు, ఒక కుమార్తెతో మీ కుటుంబ వృక్షాన్ని, ఫల వంతంగా తీర్చిదిద్దిన క్రమం కూడా ఎంతో ముదావహం. 50 సంవత్సరాల తర్వాత 'పెద్ద బాల శిక్ష' చదివితే ఏ అనుభూతి వస్తుందో మీ పుస్తకం ద్వారా ఆ అనుభూతి కలిగిందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

ప్రతి పేజీ క్రింద ఇచ్చిన జీవన సూక్తులు, సూత్రాలు ప్రతి వారి జీవన గమనంలో ఎంతో ఉపయోగపడుతాయనుటలో సందేహం లేదు. అట్లాని అదృష్టం ఒకసారే తలుపుతడుతుంది. ప్రతిభ జీవితాంతం తోడుంటుందనే అక్కినేని వారి అభిప్రాయంను అందించి, మీరు కూడా ఆయన స్థాయికి ఎదిగారు.

ఇన్ని మంచి విషయాలు సేకరించి, గ్రంథ రూపంలో తెచ్చి, ఎంతో వ్యయ ప్రయాసలకు లోనై ఆవిష్కరించి, అందుబాటులో ఉంచిన మీ కృషికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను.